# ఏపీఎస్ ఆర్టీసీతో ఈబిక్స్క్యాష్ ఒప్పందం

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కి చెందిన బస్ టికెటింగ్, ఛార్జీల వసూల్ సేవలు ఆటోమేట్, డిజిటలైజ్ చేయనున్నట్లు ఈబిక్స్క్యాష్ ఛైర్మన్ రాబిన్ రైనా తెలిపారు. ఇందులో భాగంగా 14 వేల 950 బస్సుల కోసం ఇంటెలిజెంట్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ రూపకల్పన, డెవలప్, మెయింటెన్ చేయనున్నామన్నారు. ఈబిక్స్క్యాష్ ఇంటెలిజెంట్ ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ టికెటింగ్ మెషీన్లు, సాఫ్ట్వేర్, టికెటింగ్, కలెక్షన్ సహ అన్ని అంశాలు ఆటోమేట్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఏదైనా ఆదాయానికి గండిపడితే దాన్ని చక్కదిద్దడం, ప్రయాణీకులకు వేగవంతమైన సేవలు, రియల్ టైమ్లో బస్సు ప్రయాణించే మార్గంలో ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీలు ట్రాక్ చేయడం, ఆడిట్ నిర్వహణ, క్రమబద్ధమైన ఎంఐఎస్, రియల్ టైమ్ డేటా వంటివన్నీ ఇది సమకూర్చుచుందన్నారు. రవాణా సంస్థ నిర్వహించే అన్ని బస్సుల్లో మానవ వనరులను గరిష్ఠస్థాయిలో ఉపయోగించుకునేలా ఇది చూస్తుందన్నారు. ఈ కాంట్రాక్ట్ వ్యవధి పని అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు ఉంటుందన్నారు. రాబోయే కొద్ది నెలల్లో కార్యాచరణను ప్రారంభించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు.